తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
20- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



## మేడారం మెరిసేలా

**నా సంకల్పం నెరవేరింది**
**దక్షిణాది కుంభమేళాగా మేడారం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**పునరుద్ధరించిన గద్దెల ప్రారంభం**
**మంత్రులతో కలిసి తొలి మొక్కు చెల్లింపు**
**కుటుంబంతో కలిసి పూజలు**
**ఈ నెల 28 నుంచి 31 వరకు మహా జాతర**

**మేడారం, జనవరి 19,తరంగాలు :**
దక్షిణాది కుంభమేళగా, ప్రపంచ ప్రఖ్యాతి పొందే విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలనే తన సంకల్పం నెరవేరిందని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ గద్దల ప్రాంగణాన్ని పునరుద్ధరించడంతోపాటు మేడారం సమగ్ర అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించి 251 కోట్ల వ్యయంతో చేపట్టిన పనుల పైలాన్?ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర సహచర మంత్రివర్గ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం మేడారంలో సీఎం ఆవిష్కరించారు. అనంతరం మేడారంలో గిరిజన దేవతలైన సమ్మక్క సారలమ్మ పునరుద్ధరించిన ఆలయాన్ని ప్రారంభించారు. ఈ నెల 28 నుంచి

వివరాలు2లో..

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు బిన్ జాయెద్

**ఒకే కారులో ఇరు దేశాధినేతల సవారీ**



**న్యూఢిల్లీ, జనవరి 19,తరంగాలు :**
భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక ఆహ్వానం మేరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ సోమవారం ఢిల్లీకి విచ్చేశారు. విమానాశ్రయానికి స్వయంగా మోదీ వెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి ప్రధాని నివాసం వరకు వీరిద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. ఈ పర్యటన గురించి మోదీ సామాజిక

వివరాలు2లో..

## మరోసారి సీబీఐ ఎదుటకు విజయ్

**కరూర్ తొక్కిసలాట ఘటనపై విచారణ**



**న్యూఢిల్లీ, జనవరి 19,తరంగాలు :**
'కరూర్ కార్నర్ మీటింగ్?కు ఎందుకు మీ రాక ఆలస్యమైంది? అంతపెద్ద ఎత్తున మీటింగ్ జనం వస్తే తొక్కిసలాట నివారణకు మీరేం చర్యలు తీసుకు న్నారు?' అంటూ తమిళ వెట్రి కజగం (టీవీకే) అధినేత విజయ్?ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ప్రశ్నించించినట్లు తెలిసింది. కరూర్ తొక్కిసలాట కేసులో భాగంగా సోమవారం ఆయన

వివరాలు2లో..



## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

**ఫోన్ ట్యాపింగ్ కేసులో.. నేడు సిట్ విచారణకు**
**జూబ్లీహిల్స్ పీఎస్‌లో 11 గంటలకు హాజరవ్వాలని ఆదేశం**
**బీఆర్ఎస్ భవన్ నుంచి విచారణకు వెళ్లనున్న హరీశ్!**
**రాజకీయ వేధింపులే కాంగ్రెస్ ఎజెండా అన్న బీఆర్?ఎస్ నేత కేటీఆర్**

**హైదరాబాద్,జనవరి 19,తరంగాలు :**
ఫోన్ అక్రమ ట్యాపింగ్? కేసులో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, భారాస నాయకుడు హరీశ్?రావుకు సిట్? అధికారులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్? జూబ్లీహిల్స్?లోని తమ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. హరీశ్?రావు జిల్లా పర్యటనలో ఉండటంతో సిట్? సిబ్బంది నోటీసులను కోకాపేటలోని ఆయన ఇంట్లో ఇచ్చి వెళ్లారు. దాదాపు రెండేళ్లుగా జరుగుతున్న ఫోన్? ట్యాపింగ్? కేసు దర్యాప్తులో భాగంగా భారాస అగ్రనేతను విచారించేందుకు నోటీసు జారీ చేయడం ఇదే ప్రథమం. ఫోన్? ట్యాపింగ్? కేసు అనేక మలుపులు తిరుగుతున్న విషయం తెలిసిందే. భారాస అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నాయకులు, వ్యాపారులు మొదలు జడ్జీల ఫోన్లనూ ట్యాప్? చేశారని, వాటికి సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలపై పంజాగుట్ట పోలీస్?స్టేషన్లో 2024 మార్చిలో కేసు నమోదైంది. అనంతరం జరిగిన పరిణామాల్లో ట్యాపింగ్? వ్యవహారంలో ప్రధాన నిందితుడు, ఎస్?ఐబీ ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్?రావు విదేశాలకు పారిపోవడంతో దర్యాప్తునకు ఆటంకం ఏర్పడింది. మిగతా నిందితులను అరెస్టు చేసినప్పటికీ ప్రభాకర్?రావు అందుబాటులో లేకపోవడంతో చాలాకాలంపాటు దర్యాప్తు నిలిచిపోయింది. మళ్లీ గత జూన్?లో ప్రభాకర్?రావు హైదరాబాద్? రావడంతో దర్యాప్తు ఊపందుకుంది. ఇదే కేసులో మరో నిందితుడైన ఐన్యూస్? ఎండీ శ్రవణ్‌రావు కూడా అంతకుముందే విదేశాల నుంచి తిరిగివచ్చారు. ఫోన్ కాల్స్ ఆధారం దర్యాప్తులో భాగంగా.. సిట్? అధికారులు శ్రవణ్‌రావు, ప్రభాకర్‌రావులతోపాటు ఎస్?ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావులకు మధ్య ఫోన్ సంభాషణ

వివరాలు2లో..

## పరువునష్టం కేసులో విచారణకు రాహుల్?



గాంధీ గైర్హాజరు సుల్తాన్‌పూర్ : **జనవరి 19,తరంగాలు :**
తనపై నమోదైన పరువు నష్టం కేసుకు సంబంధించి సుల్తాన్‌పూర్‌లోని ఎంపి, ఎమ్మెల్యేల కోర్టులో సోమవారం జరిగిన విచారణకు కాంగ్రెస్? నాయకులు రాహుల్?గాంధీ గైర్హాజరయ్యారు. దీంతో కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 20కు కోర్టు వాయిదా వేసింది. రారు బరేలీ ఎంపి కూడా అయిన రాహుల్?గాంధీ కోర్టు ముందు తన వాంగ్మూలాన్ని నమోదు చేయాల్సి ఉంది. అయితే రాహుల్?గాంధీ ముందుగా ప్రకటించిన షెడ్యూల్? ప్రకారం కేరళలో ఉన్నందున సోమవారం విచారణకు హాజరుకాలేక పోయారని ఆయన తరపు న్యాయవాది కాశీ ప్రసాద్? శుక్లా కోర్టుకు విన్నవించారు. ఈ విన్నపాన్ని పరిగణనలోకి తీసుకున్న జడ్జి శుభం వర్మ రాహుల్?గాంధీకి స్వయంగా హాజరుకావడానికి చివరి అవకాశాన్ని కల్పించారని, తదుపరి విచారణను ఫిబ్రవరి 20కి నిర్ణయించారని కాశీ ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని హనుమాన్?గంజ్? నివాసి అయిన బిజెపి కార్యకర్త విజరు మిశ్రా ఈ పరువు నష్టం కేసు దాఖలు చేశారు.

## కొత్త పార్టీ ఏర్పాటుపై వేగం పెంచిన కవిత



హైదరాబాద్: **జనవరి 19,తరంగాలు :**
కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా చేస్తున్న ప్రయత్నాల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వేగం పెంచారు. తెలంగాణ రాష్ట్ర స్థితిగతులు, సమగ్రాభివృద్ధి, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారాలు, వనరుల వినియోగంపై అధ్యయనం కోసం గతంలోనే కమిటీలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్? బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం ఆయా

వివరాలు2లో..

## పెట్టుబడులతో రండి

**ప్రవాసాంధ్రులకు సిఎం చంద్రబాబు పిలుపు**
**జ్యూరిచ్‌లో వరుస భేటీలతో బిజీబిజీ**



**అమరావతి జనవరి 19,తరంగాలు :**
విదేశాలలో నివసించే ప్రతి ఒక్క తెలుగువారూ రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆర్థిక వేదిక పెట్టుబడుల సదస్సులో పాల్గొనేందుకు దావోస్కు వెళ్లిన ఆయన సోమవారం జ్యూరిచ్కు చేరుకున్నారు. అక్కడ అనేకమంది ప్రముఖులతో భేటీ అయ్యారు. తెలుగువారితో నిర్వహించిన డయాస్పోరా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో ఇష్టాగోష్టిగా

వివరాలు2లో..

## అధికారిక చాంబర్‌లో రాసలీలలు

**కర్ణాటకలో డీజీపీ స్థాయి అధికారి రామచందర్?రావు చౌకబారు చేష్టలు**
**మహిళలతో సన్నిహితంగా మెలిగిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్**
**తీవ్రంగా స్పందించిన సీఎం సిద్ధరామయ్య.. విచారణకు ఆదేశం**



బెంగళూరు, **జనవరి 19,తరంగాలు :**
కర్ణాటక పోలీస్ శాఖలో ఒక అత్యున్నత స్థాయి అధికారి విధుల్లో ఉండి కూడా తన కార్యాలయంలోనే రాసలీలలు సాగించాడు. ఖాకీ యూనిఫాంలో ఉండి కూడా తన దిగజారుడుతనాన్ని లోకానికి చూపించాడు. అందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్?మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు బాధితులు రహస్యంగా ఈ వీడియోలను చిత్రీకరించి సోషల్?మీడియాలో

వివరాలు2లో..

# మేడారం మెరిసేలా

మొదటి పేజీ తరువాయి

31 వరకు గిరిజన పండు గ మహా జాతర జరగనుంది. కాగా తన కుటుంబ సభ్యులు, మంత్రులతో కలిసి సమ్మక్క సారలమ్మలకు సీఎం రేవంత్?రెడ్డి తొలి మొక్కులు చెల్లించుకున్నారు. మనవడితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి తులాభారం, వన దేవతలకు నిలువెత్తు బెల్లాన్ని సమర్పించారుఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడుతూ.. కుంభమేళా తరహాలో రాష్ట్ర ప్రభుత్వం మహా జాతరను నిర్వహిస్తుందని అన్నారు. 'జనవరి 19, 2026 నా జీవితంలో శాశ్వతంగా గుర్తుండిపోయే రోజు. ఈ గడ్డకు పోరాటాల స్ఫూర్తి నింపిన మేడారం సమ్మక ?క సారలమ్మల గద్దెలను ప్రజా ప్రభుత్వంలో పునర్నిర్మించి భక్తులకు అంకితం చేసే పవిత్ర అవకాశం నాకు లభించిన రోఈ రోజు ఉదయం కుటుంబ సమేతంగా, సహచర మంత్రుల సమేతంగా వనదేవతలు, జన దేవతలైన సమ్మక్క సారల మ్మ గద్దెలను సందర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న సం దర్భం మరచిపోలేని పవిత్ర జ్ఞాపకం' అని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్?లో పోస్టు చేశారుమనవడితో కలిసి తులాభారమేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి మొక్కులు చెల్లించుకోవడానికి సోమవారం ఉదయం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం వద్ద మనవడు రేవాన్ష్?తో కలిసి తక్కెడలో కూర్చుని తులాభారం వేయించుకున్నారు. తాతా మనవడు కలిసి ఇద్దరి బరువు 68 కిలోలు తూగారు. ఈ మేరకు అమ్మవార్లకు 68 కిలోల ఎత్తు బంగారం (బెల్లం) మొక్కు కింద సమర్పించారు.జాతరకు మూడు కోట్ల మందిగిరిజనుల ఆరాధ్యదైవమైన సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజుల 'గద్దెలు'లను రాష్ట్ర ప్రభుత్వం 101 కోట్ల రూపాయలతో పునర్నిర్మించింది. 2026వ సంవత్సరం మేడారం జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 150 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టింది.

ఈసారి జాతరకు సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయిప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతర నిర్వహణకు భక్తుల సౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వం కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. మేడారం మహా జాతరకు ఇస్తున్న ప్రాముఖ్యతను చాటిచెబుతూ సీఎం రేవంత్?రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం ఆదివారం మేడారంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం హైదరాబాద్ వెలుపల జరగడం ఇదే మొదటిసారిమేడారం జాతర అనేది ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇది ధైర్యాన్ని దైవత్వంగా మార్చిందని, కాకతీయ సామ్రాజ్యంపై తిరుగుబాటుకు నాయకత్వం వహించిన సమ్మక్క సారలమ్మలను వన దేవతలుగా, కోట్లాదిమంది భక్తులకు ఇలవేల్పుగా విశ్వసించే సమయంలో మేడారంలో 'మహా జాతర'ను జరుపుకుంటారు.

# పెట్టుబడులతో రండి

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. ప్రస్తుతం భారత్లో తప్ప అన్ని ఇతర దేశాల్లోనూ మానవ వనరుల కొరత ఉందని అన్నారు. విదేశాల్లోని తెలుగువారు ఉద్యోగస్తులుగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ అన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. భార్యాభర్తల్లో ఒకరు ఉద్యోగం, ఇంకొకరు వ్యాపారం చేయాలని సూచించారు. రాష్ట్రంలో వ్యాపారం చేయడంతోపాటు, పరిశ్రమల స్థాపనకు ఎన్నో అవకాశాలున్నాయని అన్నారు. ఆ లక్ష్యంతో రాష్ట్రానికి వచ్చే ప్రవాసాంధ్రులకు, ప్రవాస భారతీయులకు సహకారం అందిస్తామన్నారు.. విదేశాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారు కూడా పెట్టుబడులతో రాష్ట్రానికి వస్తే సహకరిస్తామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తరఫున చేయూతనిస్తామన్నారు. కొత్త తరహాలో ఆలోచన చేస్తే మంచి పారిశ్రామికవేత్తలుగా మారవచ్చునని అన్నారు. విదేశాల్లో ఉన్న వారిని సమన్వయం చేసుకునే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు లోకేష్, భరత్ తీసుకోవాలన్నారు. అక్కడి తెలుగువారిని గోదావరి పుష్కరాలకు రావాలని ఆహ్వానించారు.ఆంధ్రాలో ఉన్నట్టే ఉందిఈ సమావేశం చూస్తుంటే సొంత రాష్ట్రంలో ఉన్నట్టే ఉందన్నారు. గతంలో దావోస్కు వచ్చినప్పుడు భారతీయులే తక్కువగా ఉన్నారని, ఇప్పుడు మొత్తం తెలుగువారే ఎక్కువగా కనిపిస్తుండడం సంతోషం కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా 195 దేశాల్లో తెలుగువారు ఉన్నారని చెప్పారు. సవాళ్లను అధిగమించేలా యువత కష్టపడాలని, ప్రపంచాన్ని ప్రభావితం చేసే కమ్యూనిటీగా తెలుగు వాళ్లు ఎదగాలని పిలుపునిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో సహకరించేందుకు ప్రవాసాంధ్రులు కూడా తరలివచ్చారని, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ఇచ్చిన సహకారం మరువలేనిదని వ్యాఖ్యానించారు. అభివృద్ధి కోసం భారీగా పెట్టు బడులను ఆహ్వానిస్తున్నామని, దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం వరకు ఆంధ్రాకే వచ్చాయని చెప్పారు. ప్రధానంగా గూగుల్ ద్వారా వచ్చిన పెట్టుబడి అభివృద్ధికి కీలకంగా మారిందని వ్యాఖ్యానించారరాయబారితో కీలక భేటీజ్యూరిచ్ చేరిన వెంటనే అక్కడి భారత రాయబారి మృదుల్ కుమార్ తో భేటీ అయ్యారు. స్విట్జర్లాండ్ నుంచి ఎపిలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఫార్మా, వైద్య పరికరాలు, యంత్ర పరికరాలు, భారీ మెషినరీ తయారీ, హార్డ్వేర్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో స్విట్జర్లాండ్ ముందంజలో ఉందని మృదుల కుమార్ వివరించారు. వీటిపై భారత్ కూడా దృష్టి సారించవచ్చునని పేర్కొన్నారు. వీటిల్లో ఫార్మా, వైద్య పరికరాల పెట్టుబడులకు ఎపిలో మంచి ఆవకాశాలున్నాయని చంద్రబాబు చెప్పారు. పారిశ్రామికాభివృద్ధి కోసం రాష్ట్రంలో 25 ప్రత్యేక పాలసీలు తీసుకువచ్చామని వివరించారు. విశాఖ పెట్టుబడుల సదస్సు ద్వారా వచ్చిన భారీ పెట్టుబడుల అంశాన్ని కూడా ఆయన భారత రాయబారికి వివరించారు. 2025 దావోస్ పర్యటన ద్వారా రెండు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. స్విట్జర్లాండ్ లో పెద్దసంఖ్యలో భారతీయులు, తెలుగు వారు ఉన్నారని, వారి అభివృద్ధికి సహకరించాలని చంద్రబాబు కోరారు.సహకరించండి : లోకేష్మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఫార్మా సంస్థలు, యూనివర్శిటీలు రావడానికి ప్రవాసాంధ్రుల సహకారం అవసరమని అన్నారు. 100 కిలోల బరువును మోసే డ్రోన్లు తయారుచేసే కంపెనీలు రాష్ట్రంలో ఉన్నాయని వివరించారు. ఇరోస్ ఇన్నోవేషన్ ప్రతినిధులతో కూడా చంద్రబాబు భేటీ అయ్యారు. అంతకుముందు జ్యూరిచ్ విమానాశ్రయంలో సింగపూర్ దేశాధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నం, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, ప్రపంచ బ్యాంకు గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగాలను కూడా ముఖ్యమంత్రి కలిశారు.

# స్పెయిన్‌లో పట్టాలు తప్పిన ట్రైయిన్

మాడ్రిడ్, జనవరి 19: స్పెయిన్‌లో ఆదివారం రాత్రి ఘోర రైలు ప్రమాదం సంభ వించింది. వేగంగా వెళ్తున్న హైస్పీడ్ రైలు పట్టాలు తప్పి మరో ట్రాక్?పై వెళ్లి ఎదురుగా వస్తున్న రైలును ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రగాయాల పాలై 39 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా, మరో వంద మంది వరకు క్షతగాత్రులయ్యారు. లగా వెళ్తున్న రైలు అడముజ్ వద్ద మరో రైలును ఢీకొట్టింది. ఆ ధాటికి రెండు రైళ్ల బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతం మార్మోగింది.సమాచారం అందుకున్న స హాయక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. బోగీ ల్లో ఇరుక్కుపోయిన వారిని ఆర్మీ సాయంతో సురక్షి తంగా బయటకు తీసుకొచ్చారు. ప్రమాదంపై స్పెయిన్ ప్రధాని పెడ్రోసాంచెజ్ స్పం దిస్తూ.. బాధితులకు న్యాయం చేస్తామని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అంద జేస్తామని హామీ ఇచ్చారు.



# బీజేపీతో సీఎం చీకటి ఒప్పందం

హైదరాబాద్, : రాష్ట్రంలో సింగరేణి టెండర్ల కుంభకోణం, సీఎం, మంత్రుల వాటాల పంచాయితీలు చూస్తున్నామని, సీఎం రేవంత్?రెడ్డి, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం లేకుంటే ఈ అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని మాజీ మంత్రి హరీశ్?రావు కేంద్ర మంత్రి కిషన్?రెడ్డికి సవాల్ విసిరారు. ఈ అవినీతికి సంబంధించి దిమ్మదిరిగే విషయాలు బయట పెడుతున్నామని పేర్కొన్నారు.సోమవారం తెలంగాణ భవన్?లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్?రావు మాట్లాడారు. కాంట్రాక్టు సైట్ విజిట్ పద్ధతి నైనీ బ్లాక్?లో పెట్టామని, అందువల్ల నైనీబ్లాక్ టెండర్లు రద్దు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారని, కానీ కాంట్రాక్టు సైట్ విజిట్ పద్ధతి మన రాష్ట్రంలోనే కాదు.. దేశంలో ఎక్కడా లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం వచ్చాక 2024లో సైట్ విజిట్ విధానం తెచ్చారని, ఈ విధానం వచ్చాక మొదటి లబ్ధిదారు రేవంత్ బామ్మర్ది సృజన్?రెడ్డి అని ఆరోపించారు. ఆయన కంపెనీ శోధా కన్?స్ట్రక్షన్?కే ఈ సర్టిఫికెట్ వచ్చాక మొదటి టెండర్ దక్కిందనిఈ విధానం వచ్చాక సింగరేణిలో ఆరు టెండర్లు కూడా ప్లస్ 7 పర్సంటేజ్?కి టెండర్లు వారి అనుయాయకులకు కట్టబెట్టారని స్పష్టం చేశారు. ఓబీ కోల్ బ్లాక్ టెండర్ దేశంలో ఎక్కడ జరిగినా మైనస్ 10 నుంచి మైనస్ 22 శాతానికి పోతుందని, రేవంత్?రెడ్డి తీసుకొచ్చిన కొత్త విధానంతో అన్ని టెండర్లు ప్లస్ 7 నుంచి ప్లస్ 10 శాతానికి పోతున్నాయని తెలిపారుభట్టి విక్రమార్క కేవలం నైనీ టెండర్లు మాత్రమే రద్దు చేస్తాం అన్నారని, మరి మిగతా వాటి సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. సైట్ విజిట్ విధానంలో ముందే వెళ్లి సైట్ విజిట్ చేసి సింగరేణి నుంచి సర్టిఫికెట్ తెచ్చుకోవాలని, ఎవరు ముందుగానే టెండర్ వేస్తున్నారో తెలుసుకొని, బెదిరించి, భయపెట్టి వారికి టెండర్ దక్కకుండా చేసి తమ అనుయాయకులకు ప్లస్ 7 నుంచి ప్లస్ 20 శాతానికి కట్టబెట్టి, కమీషన్లు కొల్లగొట్టారని ఆరోపించారునైనీ బ్లాక్?లోనూ ఇదే జరగడంతో వాటాల పంచాయితీ వచ్చి కొట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కోల్ ఇండియా, వెస్ట్రన్ కోల్ బ్లాక్?లో లేని విధానం సింగరేణిలో ఎందుకు అనే దానిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.హౌలా మాటలు బంద్ చేయాలె.సీఎం రేవంత్?రెడ్డి హౌలా మాటలు బంద్ చేసి, ఆరు గ్యారెంటీల మీద దష్టి పెట్టాలని హితవు పలికారు. క్యాబినెట్ పెట్టుకుని రైతుబంధుపై, ఎరువుల కొరతపై, ఫీజు రీయింబ ర్స్?మెంట్ బకాయిల గురించి చర్చలేదన్నారు. రాజీవ్ గాంధీ అప్పటి ముఖ్యమంత్రి అంజయ్యను అవమానిస్తే టీడీపీ పుట్టిందని, ఎన్టీఆర్ కాంగ్రెస్?కు వ్యతిరేకంగా నేషనల్ ఫ్రంట్ పెట్టారు కదా అని గుర్తు చేశారు.తెలుగుదేశం పుట్టుకనే కాంగ్రెస్?కు వ్యతిరేకం. కాంగ్రెస్ భూస్థాపితమే నా లక్ష్యం' అని ఎన్టీఆర్ ప్రతిన బూనారని తెలిపారు. అంత ప్రేముంటే తెలుగుదేశంలో ఉండాల్సిందని, 'టీడీపీ నుంచి బయటకు వచ్చి నువ్వు ద్రోహం చేశావ్' అని విమర్శించారు. కాంగ్రెస్ బూస్థాపితమైతే ఎన్టీఆర్ ఆత్మకు శాంతి చేకూరుతుందని, నాలుగు ఓట్ల కోసం తెలుగుదేశం కోసం మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. 'కాంగ్రెస్, దేశం మొత్తం.. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడితే, నువ్వేమో బీజేపీ, చంద్రబాబుతో కలిసి ఉంటవ్'అని మండిపడ్డారు.కాంగ్రెస్ ఔట్ సోర్సింగ్ సీఎంవు, అసలైన కాంగ్రెస్ లీడర్ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉందన్నారు. సైట్ విజిట్ విధానం తప్పు అని నైనీ టెండర్లు రద్దు చేశారని, అదే విధానంలో జరిగిన ఆరు టెండర్లు రద్దు చేయాలని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్?రెడ్డిని డిమాండ్ చేశారు. వైఎస్?ఆర్ వీర విధేయుడిని అని చెప్పుకునే భట్టి, టీడీపీ మీద ప్రేమ చూపే రేవంత్?రెడ్డి ఇద్దరూ తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వారేనని స్పష్టం చేశారు. అన్ని విషయాలూ బయటపెడుతాం

## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

జరిగినట్లు గుర్తించారు. శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారించినప్పుడు వారిద్దరితో ఎందుకు మాట్లాడారని అడిగినప్పుడు, ఒక ప్రైవేట్? వేడుకలో అప్పటి మంత్రి హరీశ్, ప్రభాకర్?రావు కలుసుకున్నారని, ఆ సందర్భంగా వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలో తమ ఛానల్?(ఐన్యూస్?) చేసిన ఎన్నికల సర్వే గురించి ప్రస్తావన వచ్చిందని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సర్వేలో భారాసకు తక్కువ సీట్లు వస్తున్నాయని చెబితే నిఘా విభాగం మాత్రం ఎక్కువ సీట్లు వస్తున్నాయని ఎలా చెబుతుందని ప్రభాకర్‌రావును హరీశ్ అడిగినట్లు, దీనికి సంబంధించి మరింత స్పష్టత కోసం తనతో మాట్లాడమని ప్రభాకర్‌రావుకు సలహా ఇచ్చినట్లు శ్రవణ్‌రావు చెప్పినట్లు తెలుస్తోంది. శ్రవణ్?రావు తన ఛానల్ సిబ్బంది ద్వారా పోటీతీవ్రంగా ఉన్న కొన్ని నియోజకవర్గాల్లో అప్పటి ప్రతిపక్షం తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారికి సహకరిస్తున్న వారి ఫోన్? నంబర్లు సేకరించి ప్రభాకర్?రావుకు పంపేవారని, వీటిని ట్యాప్? చేయించి వారిని కట్టడి చేసేందుకు ఉపయోగించేవారని, ఇందులో ప్రణీత్‌రావు ప్రమేయమూ ఉందని సిట్? దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. హరీశ్?–ప్రభాకర్?రావులు కలుసుకున్న సందర్భంలోనే ఈ మొత్తం వ్యవహారానికి బీజం పడిందని సిట్? భావిస్తోంది. దీన్ని నిర్ధారించుకునేందుకే హరీశ్?రావుకు నోటీసులిచ్చింది.

## కొత్త పార్టీ ఏర్పాటుపై వేగం పెంచిన కవిత

మొదటి పేజీ తరువాయి

కమిటీ సభ్యులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాము చేస్తున్న అధ్యయనం గురించి వివరించి, ప్రాథమిక నివేదికను కమిటీ సభ్యులు సమర్పించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి అవసరమైన బ్లూప్రింట్? రూపొందించే పనిలో తెలంగాణ జాగృతి నాయకులు నిమగ్నమయ్యారు. రెండు, మూడు నెలల్లో నూతన రాజకీయ ఏర్పాటుపై మరింత స్పష్టత వస్తుందని జాగృతివర్గాలు తెలిపాయి.ప్రశాంత్‌కిశోర్‌తో కొత్త పార్టీ ఏర్పాటు దిశగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సన్నద్ధమవుతున్న నేపథ్యంలో.. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్? కిశోర్?తో ఆమె భేటీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ ఏర్పాటు, ప్రజా సమస్యలపై పోరాటం, జనం కోణంలో పనిచేసే విధానం తదితర అంశాలపై ఆయనతో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు ప్రచారంలో ఉంది. ఈ విషయాన్ని జాగృతి వర్గాలు అధికారికంగా ధ్రువీకరించలేదు.

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు బిన్ జాయెద్

మొదటి పేజీ తరువాయి

మాధ్యమాల్లో స్పందిస్తూ, తన సోదరుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఇండియాకు విచ్చేయడం ఆనందాన్నిచ్చిందని కొనియాడారు. ఆయన పర్యటన భారత్ మైత్రి బంధానికి ప్రతీకకా నిలుస్తుందని అభివర్ణించారు. అనంతరం ఇద్దరు దేశాధినేతలు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. మధ్యప్రాచ్యంలో ప్రస్తుతం ఉద్రిక్తలు నెలకొన్న వేళ వీరిద్దరి భేటీ ప్రాధాన్యతను సంతరించుకున్నది.

## మరోసారి సీబీఐ ఎదుటకు విజయ్

మొదటి పేజీ తరువాయి

రెండో సారి సీబీఐ ఎదుట హాజరయ్యారు. ఉదయం చెన్నై నుంచి ప్రత్యేక ఫ్లైట్?లో విజయ్ ఢిల్లీకి చేరుకున్నారు.అనంతరం 10 గంటలకు నేరుగా సీబీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. సీబీఐ అధికారులు ఆయన్ను సు మారు ఆరు గంటల పాటు విచారించింది. సాయంత్రం 5 గంటల తర్వాత విజయ్ కా ర్యాలయం నుంచి బయటకు వచ్చారు. ఈ కేసులో జనవరి 12న మొదటి సారి విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. మరోవైపు ఈకేసులో సీబీఐ వచ్చే నెలలో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేస్తుందని సమాచారం.

## అధికారిక చాంబర్‌లో రాసలీలలు

మొదటి పేజీ తరువాయి

పోస్ట్ చేసినట్లు తెలుస్తున్నది. విదేశాల నుంచి డ్రగ్స్ రవాణా చేస్తూ పట్టుబడిన నటి రన్యారావు తండ్రే ఈ పోలీస్ ఉన్నధికారి కావడం చర్చనీయాంశమైంది. కర్ణాటక కేడర్?లో డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు కొద్దిరోజులుగా తన కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు మహిళలతో సన్నిహితంగా ఉంటున్నాడు. వేర్వేరు సందర్భాల్లో తన చాంబర్?కు వచ్చిన మహిళలతో ఆయన సన్నిహితంగా ఉంటున్నాడు.సదరు మహిళలను తాకుతూ, కౌగిలించుకుంటున్న వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ వ్యవహారంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రంగా స్పందించారు. పోలీసుశాఖ ఉన్నతాధికారి అయి ఉండి ఇలాంటి చౌకబారు పనులకు పాల్పడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు పోలీస్ అధికారిపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. మరోవైపు తనపై వస్తున్న ఆరోపణలను సదరు పోలీస్ అధికారి రామచంద్రరావు తోసిపుచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు పూర్తిగా నకిలీవని కొట్టిపడే స్తున్నారు. ఎవరో కావాలనే తనను లక్ష్యంగా చేసుకుని మార్ఫింగ్ వీడియోలను సృష్టించారని పేర్కొన్నారు.

# స్వచ్ఛ భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 19,తరంగాలు : స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య కోరారు.సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వివిధ శాఖల సిబ్బంది,యువజన సంఘాలు,వివిధ పార్టీ ల నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ, వ్యక్తిగత మరుగుదొడ్ల, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో శుభ్రత, గోడలపై పెయింటింగ్, పాలిథిన్ నిషేధం, సేంద్రియ ఎరువుల తయారీ, స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం తో పని చేయాలని సర్పంచ్ బేతి సాంబయ్య తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, మాజీ ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్,వార్డు సభ్యులు,మహిళ సంఘం ప్రతినిధులు,ఆరోగ్య కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆరచవతీచస్ పార్టీ అధ్యక్షుడు, శ్రేణులు ,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జైగౌడఉద్యమం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా గుదే వీరన్న గౌడ్



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి.19, తరంగాలు:తెలంగాణ ఉద్యమకారుడు గుదే వీరన్నను జైగౌడ ఉద్యమం మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షునిగా జాతీయ అధ్యక్షులు రామారావు గౌడ్ నియమించారు.ఈ..మేరకు నియామకపత్రాన్ని జైగౌడఉద్యమం జాతీయఅధ్యక్షుడు రామారావుగౌడ్ హైదరాబాద్ లో గుదే వీరన్నగౌడ్ కు అందజేశారు. ఈసందర్భంగా.. జైగౌడఉద్యమం మహబూ బాబాద్ జిల్లా అద్యక్షుడు గుదే వీరన్నగౌడ్ మాట్లా డుతూ...మహబూబాబాద్ జిల్లాలో గౌడ సంఘం బలోపేతం కృషి చేస్తానని, అన్ని గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి కృషిచేసిన జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు నారాయణగౌడ్, ఉపాధ్యక్షులు కొంపెల్లి వెంకట్ గౌడ్, శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలియజేసారు. గుదే యుగంధర్, ఉదయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**మున్సిపాలిటీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 19, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం లోని 5 వ కౌన్సిలర్ జనరల్ మహిళ,6 కౌన్సిలర్ బీసీ జనరల్,2 కౌన్సిల్ అభ్యర్థుల కోసం గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దామర కొండ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వారి యొక్క దరఖాస్తును మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు భూక్య ఉమా కార్యాలయం నందు ఇవ్వాలని అదేవిధంగా పార్టీ నిర్ణయించి బీఫామ్ ఇచ్చినటువంటి అభ్యర్థులను గెలిపించాలని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి , శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, స్థానిక ఎంపీ బలరాంనాయక్, ఆధ్వర్యంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న సందర్భంగా మన పరిధిలోని రెండు కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పార్టీకి ఇచ్చినట్టయితే అమీనాపురం లోని రెండు వార్డు లలోఅభివృద్ధిని ఇంకా చేసే అవకాశం ఉన్నది కాబట్టి పార్టీని గెలిపించాలని సందర్భంగా కోరారు.ఈ కార్య క్రమంలోమండల ఉపాధ్యక్షుడు కల్లెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఆరిద్రపు శ్రీనివాస్, లింగాల నేతాజీ,పోకల శ్రీనివాస్, జన్ను కట్టయ్య, వేల్పుగొండ ఏలియా, నదునూరి సారంగం, ఎర్రం శెట్టి అశోక్, సామ శ్రీనివాస్,కోడారి నాగేంద్రబాబు,కొనకటి కరుణాకర్,భోగం రమ, జన్ను శ్రీనివాస్, సింగిరెడ్డి కర్ణాకర్, సాయికిరణ్,టి.వెంకట రామ నరసయ్య, కోనకటి వెంకటరెడ్డి, ఆరిద్రపు కుమారస్వామి,ఎస్.వెంకన్న,లాకావత్ బాలు నాయక్,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# తురకగూడెం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



పాలేరు ఆర్సీ,19 జనవరి (తరంగాలు)

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం తురకగూడెం గ్రామం బిఆరచవతీచస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ బొల్లం శ్రీను కొన్ని రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ తో చనిపోయిన విషయం తెలుసుకున్న కందాళ .బొల్లం శ్రీను. కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మరియు దేవరశెట్టి సత్యనారాయణ ,కన్నెబోయిన వీరభద్రం వారి కుటుంబాలని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి భరోసా ఇచ్చిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో తురకగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి కన్నెబోయిన లింగయ్య, ఉదయ్ , కిరణ్, మంగయ్య, పిట్టయ్య,రామారావు, వీరేందర్, అశోక్,నరేందర్, బొల్లం బాలకృష్ణ, బొల్లం నాగరాజు, బొల్లం శ్రీనివాస్ ,బొల్లం పిట్టయ్య, బయ్య వెంకన్న , జీడయ్య, రెడ్డెబోయిన రామారావు, కన్నెబోయిన శ్రీను,బొల్లం మల్సూర్, కొమ్ము వెంకటేశ్వర్లు, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సురేష్, రెడ్డిబోయిన పుల్లారావు, బుర్ర శివ సాయి జూలూరి వీరస్వామి, కన్నేబోయిన నరేష్, మరియు కూసుమంచి మండల పార్టీ ముఖ్య నాయకులు మాజీ జెడ్పిటిసి రామచంద్రనాయక్, మండల పార్టీ అధ్య క్షులు వేముల వీరయ్య,మలిడి వెంకన్న, రవి, బుచ్చిబాబు, బాలకృష్ణ,మాజీ ఎంపీటీసీ బాలాజీ, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి, సర్పంచులు బానోతు బిక్షం నాయక్, దాంట్ల సతీష్,కిషన్, కాసాని సైదులు,జగిత్యా, కొండపల్లి సతీష్ , గోపే రాము, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలలో చీరల పంపిణీ.



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 19, తరంగాలు:సోమవారం కేసముద్రం మండల పరిషత్ ఆవరణ లోని రైతు వేదికలో కేనముద్రం మున్సిపల్ పరిధి గ్రామాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా చీరలను పంపిణీ చేశారు. కేసముద్రం మున్సిపల్ కమీషనర్ టి.శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గంట సంజీవ రెడ్డితో సహా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఆర్టిఏ సభ్యుడు రావుల మురళీ, మార్కెట్ డైరెక్టర్ వసంత రావు, సీనియర్ నాయకులు దస్రు నాయక్, ఇనుగుర్తి మండలాధ్యక్షుడు కూరెళ్ళి సతీష్ పాల్గొనగా గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చిన్న తప్పు కూడా జరగదనీ, రాబోయే రోజుల్లో ప్రతీ సందర్భంలో ప్రభుత్వానికి అండగా ఉండాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మహిళలను కోరారు. అంతే కాకుండా మెప్మా కేసముద్రం మున్సిపాలిటీ మహిళా శక్తి-సాధించిన విజయాలలో మున్సిపల్ పరిధిలోని 491 స్వయం సహాయక సంఘాలలో 5038 సభ్యులు ఉన్నారని, 21 కొత్త సంఘాలను ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ ద్వారా 344 గ్రూపులకు 67.70 కోట్లు రూపాయల బ్యాంకు రుణాలు మంజూరు, 2023-2025 సంవత్సరంలో 399 గ్రూప్ లకు రూ.140.10 కోట్లు మంజూరు, 75 ఎంటర్ ప్రైజ్ యూనిట్లు ఏర్పాటు, 1 ఇందిరా మహిళా శక్తి కాంటీన్ యూనిట్ ఏర్పాటు, 582 స్కూల్ యునిఫాం కట్టుటకు (30) మంది మహిళలకు ట్రైనింగ్ పూర్తి, శ్రీ నిధి సురక్ష క్లెయిమ్ క్రింద 6 క్లెయిమ్ లకు రూ.20 లక్షల మంజూరు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాల సభ్యులను నియమించి 13 స్కూల్ లలో సంరక్షణ, నిర్వహణ పనులు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంసి విజయ, పట్టణ నమైక్య అధ్యక్షురాలు అనితతో పాటు ఆర్ ఏ లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## క్రిమిసంహారక మందు తాగి యువకుడి ఆత్మహత్య..



కేసముద్రం, మహబూబాబాద్ జిలా ,ప్రతినిధి, , తరంగాలు : క్రిమిసం హారం గా మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేసముద్రం మండ లంలో చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన కథనం ప్రకారం సంగ సతీష్ (40) వికలాంగుడు ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో తనకి ప్రభుత్వ ఉద్యోగం లేకపోవడం వికలాంగుడు కావడంతో తనకి పెళ్లి సంబంధాలు రావడంలేదని మనస్థాపానికి గురై కొన్ని రోజులుగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది శనివారం తన ఇంటి వెనకాల గడ్డి మందు తాగి వాంతులు చేసుకోగా అతనిని గమనించిన తండ్రి నర్సయ్య వెంటనే మహబూ బాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించి చికిత్స అందిస్తుండగా శనివారం రాత్రి తన కుమారుడు సంగ సతీష్ మరణించినట్లు, ఈ మేరకు మృతుడి తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మేడారం జాతర జరిగే మూడు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించాలి.

**కుటుంబ సమేతంగా వెళ్లాల్సిన జాతర కాబట్టి పిల్లల సెలవులకై నిరీక్షణ**

**ఇది కేవలం ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక కూడా**

**విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తెలంగాణ సంస్కృతిని అర్థం చేసుకునే గొప్ప అవకాశం**



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి. 19, తరంగాలు:మేడారం జాతరకు సెలవులు మూడు రోజులు ప్రకటించాలని కోరుతూ టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో , ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజన సమయంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో జరిగే మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరను ప్రపంచంలో రెండవ అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తించారనీ, ఈ జాతరలో గత సంవత్సరాల గణాంకాల ప్రకారం లక్షలాది మంది భక్తులు తెలంగాణ వ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా వచ్చి దర్శించుకున్నారని గుర్తు చేశారు. ఇది కేవలం ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాకుండా, గిరిజన సంప్రదాయాలకు ప్రధాన ప్రతీక అని, తెలంగాణ సంస్కృతికి మూల స్తంభం అని వివరించారు.ఈ జాతర సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో దైవ దర్శనం చేసుకుంటారని అన్నారు.ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలు సమ్మక్క, సారక్క తల్లులు ఇద్దరు కొలువుదీరిన మరుసటి రోజును సెలవు దినంగా ప్రకటిస్తూ వస్తున్నాయని, దీనివల్ల ఆరోజే అందరూ మేడారం జాతరకు వస్తూ ఉండడం వలన లక్షలాది మంది ప్రజలు పాల్గొనే కారణంగా ట్రాఫిక్ సమస్యలు, కష్టతర ప్రయాణం , వసతి సౌకర్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, దర్శన సమయంలో కిక్కిరిసిన జనాభా వల్ల పిల్లలకు దర్శన భాగ్యం కూడా కలగట్లేదు అని అన్నారు. ఇది కుటుంబ సమేతంగా వెళ్లాల్సిన జాతర అనీ, పిల్లలకు సెలవులు ఇవ్వందే వాళ్ళు జాతరకు వెళ్ళరని, వారి సెలవులకై వేచి చూసి, సెలవులు ఇచ్చాక మాత్రమే జాతరకు తరలి వెళ్తారని అన్నారు. మూడు రోజులు సెలవులు ఉంటే పబ్లిక్ ఇంత పోటెత్తరని, జాతరను కూడా ఎంజాయ్ చేస్తారని, ఇది విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తెలంగాణ సంస్కృతిని అర్థం చేసుకునే గొప్ప అవకాశం అని అన్నారు.ఈ నెల 28న సారక్క తల్లి,29న సమ్మక్క తల్లి గద్దెల పైకి కొలువుదీరుతారని ,30న భక్తుల మొక్కులందుకొని తిరిగి 31న వన ప్రవేశం చేస్తారనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు.కావున ప్రభుత్వం ప్రజా ఆకాంక్షను గౌరవించి మేడారం జాతర సందర్భంలో తల్లులు కొలువుదీరే ఈ మూడు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు మరియు విద్యాసంస్థలకు అధికారికంగా సెలవులు ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊటుకూరి ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయులు అప్పాల నాగరాజు, నరసింహస్వామి, భూక్య శ్రీను, రమాదేవి తదితరులు పాల్గొన్నారు



# సీఎం సహాయనిధి చెక్కు పంపిణి



నర్సింహులపేట జనవరి 19 తరంగాలు డోర్నకల్ శాసనసభ్యులు రామ చంద్రనాయక్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. నర్సింహులపేట మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన లబ్దిదారుడు దుండి. జంపయ్య కు మంజూరైన 35,000, రూపాయల చెక్కును గ్రామ నాయకుల చేతుల మీదుగా లబ్దిదారునికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ఈ నిధులు ఎంతో ఆసరాగా నిలుస్తాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, చెక్కులను ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మంజూరు చేయిస్తున్నారని, లబ్దిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
మంగళవారం 20, జనవరి 2026

# మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



హనుమకొండ ప్రతినిధి, జనవరి 19,తరంగాలు: రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి పాల శీతలీకరణ కేంద్రం( బ్రాంచ్ మిల్క్ సెంటర్) భవన నిర్మాణానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు మహిళలతో పరకాల ఇందిరా మహిళా శక్తి డెయిరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే మండల కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్రం భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం చెందడానికి పాడి పరిశ్రమలు అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వ సహకారంతో డెయిరీ ని అభివృద్ధి సాధించే విధంగా కృషి చేయాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప సంకల్పంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఈ మహా యజ్ఞంలో పరకాల నియోజకవర్గ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కోరారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**



హనుమకొండ ప్రతినిధి, జనవరి 19, తరంగాలు: మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్.రవి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, మెప్మా పీడీ జోనా, కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. పట్టణాలలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి పట్టణం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పరిధిలోని వార్డుల వారీగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్యను ఆదేశించారు. వార్డుల వారీగా ఎక్కువమంది సిబ్బందితో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, డిఆర్డిఏ డీపీఎంలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

వరంగల్ ప్రతినిధి, 19 జనవరి, తరంగాలు: విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారువరంగల్ ఉర్సు గుట్ట తాళ్ళపద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ మరియు ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండవ రోజు ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు. ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్?ను సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో ముమ్ముందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని, పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు. జిల్లాలోని 85 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా, టెక్నికల్ పాఠశాలల నుంచి 6000 మందివిద్యార్థులు పాల్గొన్నారు. వెయ్యికి పైగా ఇతరులు వీక్షించారు. శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. అటవీశాఖ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు





చేశారు. జీవవిజ్ఞానం, పర్యావరణ సంరక్షణ, నీటి నిర్వహణ, పునర్వినియోగ శక్తులు, వ్యవసాయ యాంత్రీకరణ, సుస్థిర అభివృద్ధి, రోబోటిక్స్, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు వంటి విభాగాల్లో విద్యార్థులు సరికొత్త నమూనాలు ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ“గ్రామీణ, పట్టణ, ఆదివాసి పరిసరాల నుంచి వచ్చిన విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు రావడం ఇది భారత భవిష్యత్తుకు గొప్ప సంకేతమన్నారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రయోగాత్మక జ్ఞానం పాఠశాల స్థాయి నుంచే పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం” అన్నారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. డిసెంబర్ రెండవ వారంలో రాష్ట్రస్థాయిలో జరిగే ప్రదర్శనలో జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రాజెక్టులను పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఉపయోగపడే స్మార్ట్ సీడ్ ప్లాంటర్, అప్రమత్తత కలిగించే రోడ్ యాక్సిడెంట్ అలర్ట్ సిస్టమ్, నీటి కొరత నివారణకు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ మోడల్, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, పారిశుద్ధ్యానికి సెన్సార్ ఆధారిత డస్ట్ బిన్, అనారోగ్యులను పర్యవేక్షించే హెల్త్ మానిటరింగ్ బ్యాండ్, శారీరక శ్రమ తగ్గించే శ్రామికుల కోసం బరువుల మోయు యంత్రం లాంటి ప్రాజెక్టులు సందర్శకుల ప్రశంసలు పెంపొందించేందుకు, సమస్యలను శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి పరిష్కార మార్గాలను ఆచరణలోకి తేవడానికి ఈ వేదిక ఎంతగానో దోహదపడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో టీమ్ వర్క్, పరిశోధనా దృక్పథం, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మనకు తెలిసిన పాఠశాల జ్ఞానం పుస్తకాల వరకే కాకుండా ప్రయోగాల రూపంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే అవకాశం ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మనకు ఇచ్చింది. ఈ వేదిక మా లోతైన ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చింది” అని చెప్పారు. ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేసారు

“ఈ తరం పిల్లల్లో శాస్త్రీయ చైతన్యం పెరగడం ఎంతో ఆనందం. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు తయారుకావడానికి ఇది గొప్ప పునాది” అని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై సెమినార్ కార్యక్రమము నిర్వహించబడిందని, మంగళవారం ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డిఇఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.



# ప్రజల వినతులకు వేగంగా పరిష్కారం చూపాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి, 19 జనవరి, తరంగాలు: ప్రజల వినతులకు వేగంగా పరిష్కారం చూపాలనివరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్?లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రామ్?రెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీడబ్ల్యూఓ రాజమణి, డీఎం అండ్ హెచ్?వో డాక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో జిల్లా కలెక్టర్?కు అందజేశారు. ఈరోజు మొత్తం 71 వినతులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 26, జీడబ్ల్యుఎంసీకి సంబంధించినవి 18,



ఇతర శాఖలకు సంబంధించినవి 27 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తుదారులతో నేరుగా సంప్రదించి, సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, వివిధ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వినతులను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు ప్రజావాణి పోర్టల్?లో అప్లోడ్ అవుతున్నాయని, పరిష్కరించిన దరఖాస్తులను కూడా తప్పనిసరిగా పోర్టల్?లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేనిచో సమస్య పరిష్కారమైనప్పటికీ పోర్టల్?లో పెండింగ్?లో ఉన్నట్లు చూపబడతాయని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీబీసీడీఓ పుష్పలత, డీసీఓ నీరజ, ల్యాండ్ సర్వే ఏడి శ్రీనివాస్, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

# పనిచేసే ప్రదేశాల్లో మహిళల భద్రతకు పోష్ యాక్ట్

## 2013ను కచ్చితంగా అమలు చేయాలి-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి,19 జనవరి, తరంగాలు:పనిచేసే ప్రదేశాల్లో మహిళల భద్రతకు పోష్ యాక్ట్--2013ను కచ్చితంగా అమలు చేయాలనివరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్--2013 (కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం) పై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోష్ యాక్ట్--2013కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత




ప్రతి శాఖాధిపతి, కార్యాలయ అధికారి పై ఉందని పేర్కొన్నారు. పోష్ యాక్ట్--2013 ప్రకారం 10 మంది కంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేసే ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని, అందులో 50 శాతం మహిళల భాగస్వామ్యం ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమిటీలో మహిళా అధ్యక్షురాలు ఉండాలని, బయటి నిపుణుడిని కూడా సభ్యుడిగా నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని గోప్యతతో, నిష్పక్షపాతంగా, వేగంగా విచారణ చేసి పరిష్కరించాలని సూచించారు. పోష్ యాక్ట్?పై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండేలా తరచూ శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోస్టర్లు, కరపత్రాలు కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించడమే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్డీఓ లు సుమారు, ఉమారాణి జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి

రాయపర్తి, జనవరి 19, (తరంగాలు): అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకురాలు అందివయాత్రలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ పాల్గొన్నారు. రాయపర్తి మండలం,ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోలేపల్లి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ వారి పార్థివదేహానికి నివాళులర్పించి,అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలీమ్మ-హరిసింగ్, మండల ముఖ్య నాయకులు రెంటలా గోవర్ధన్ రేడ్డి,మందాటి సుదర్శన్ రేడ్డిగ్రామ పార్టీ అధ్యక్షుడు భూడిద రవి,పాల శ్రీను,లేక్కల సతీష్ రేడ్డి,డీజే శ్రీను,గుగులోత్ యాకుబ్,బండపెల్లి వెంకన్న, గుంట శ్రీను,రావుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతే ప్రధాన లక్ష్యం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట ప్రతినిధి,19 జనవరి, తరంగాలు: కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అన్నారు.సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని ఎం ఎం ఆర్ ఫంక్షన్ హాల్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడంతో పాటు మహిళా సంఘాలకు 122 సంఘాలకు 28 లక్షల 84వేల 141 రూపాయల విలువ గల వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళ సంఘాలకు పంపిణీ చేశారు.తొలుత మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద దేవి కి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనతోనే సమాజం సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా వారు చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా బలపడతారని పేర్కొన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించే లక్ష్యంతో రూపుదిద్దుకుందని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవానికి నిదర్శనమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు రావాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు.ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల అభ్యున్నతే ప్రభుత్వ



ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి అంతా మరింతగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పేర్కొన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు, అసత్య మాటలను నమ్మి తప్పుదారి పట్టితే భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారుకాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి, పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ముఖ్యమంత్రి కి అది గొప్ప బహుమతిగా నిలుస్తుందని, తద్వారా వర్ధన్నపేటకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్, మోప్మా ఎ డిఎంసీ వహీదా, టౌన్ స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు అర్రేల్లి లక్ష్మీ, సర్పంచ్లు చిటూరి రాజు, పఠాన్ రజాక్, ఎస్బిఐ బ్యాంక్ ప్రతినిధులు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి, పట్టణ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, అఫ్సర్, కొండేటి బాలకృష్ణ, సుధీర్ తో పాటు మహిళా





# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

**సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
**బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కుల వివక్ష, మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచులదే కీలక పాత్ర**
**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి, 19 జనవరి, తరంగాలు:

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలను శ్రీరాముని వలె ఆదర్శంగా పరిపాలిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం నాలుగు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. సోమవారం నిర్వహించిన మొదటి విడతలో భాగంగా గీసుకొండ, సంగెం, చెన్నారావుపేట మండలాలకు చెందిన 84 మంది సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశం అన్ని ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పించి, గ్రామ పరిపాలనను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో నేర్పించడమేనని కలెక్టర్ తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన, బాధ్యతాయుత పరిపాలన నిర్వహించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, విపత్తుల సమయంలో సర్పంచుల పాత్ర, డిజిటల్ సైన్ వినియోగం, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల



కల్పనతో పాటు సామాజిక అభివృద్ధి సాధించే దిశగా పని చేయాలన్నారు. మానవత్వ కోణంతో సేవాభావంతో పాలన సాగించాలని సూచించారు. డిజిటల్ గవర్నెన్స్?కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు.అదేవిధంగా కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు (మోరల్ స్కిల్స్) వంటి అంశాలపై కూడా సర్పంచులకు అవగాహన అవసరమని అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కుల వివక్ష, మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు.వరంగల్ మహానగరం రాష్ట్రంలో రెండో రాజధానిగా అవతరించబోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు పేర్కొన్న విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. సర్పంచులు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తూ స్మార్ట్ పాలన అమలు చేసి వరంగల్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, టీవోటీలు పాక శ్రీనివాస్, కూచన ప్రకాష్, చంద్రకాంత్, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, సర్పంచ్ కూసం స్వరూప రమేష్, మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.






# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి


## ల్యాబర్తి సర్పంచ్ మన్నూరు శారద సోము

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 19,తరంగాలు : ఉపాధి హామీ పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనిల్యాబర్తి గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము అన్నారు.సోమవారం ల్యాబర్తి గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సరైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకర్, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్,ఫీల్డ్ అసిస్టెంట్ మధు,వార్డు సభ్యులు ప్రశాంత్ మరియు ఉపాధి హామీ కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు



# విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు

విజయవాడ, జనవరి 19,తరంగాలు : విజయవాడలోని ప్రసిద్ధ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో ఎమ్మెల్యే నాగరాజును ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ దర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట 1989 ఎస్సై బ్యాచ్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, డాక్టర్ సురేష్ బాబు తో పాటు ఇతరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# 1989 ఎస్సై బ్యాచ్ రీయూనియన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు



విజయవాడ, జనవరి 19,తరంగాలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ నగరంలోని ఎనచవతీతీచసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన 1989 ఎస్సై బ్యాచ్ రీయూనియన్ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు ముఖ్య అదితిగా పాల్గొన్నారుఈ సందర్భంగా బ్యాచ్?లో మృతి చెందిన పోలీస్ అధికారులకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటిస్తూ ఘన నివాళులు అర్పించారు.అనంతరం 5వ పోలీస్ బెటాలియన్?లో శిక్షణ పూర్తి చేసుకున్న రోజులను స్మరించుకుంటూ, అప్పటి అనుభవాలు--జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సహచరులతో ఆత్మీయంగా డాన్స్ వేస్తూ





మమేకమయ్యారు.1989 ఎస్సై బ్యాచ్?లో ఎస్?ఐ స్థాయి నుంచి ఐపీఎస్ అధికారిగా ఎదిగి, కమిషనర్ హోదాలో పదవి విరమణ చేసిన అనంతరం ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి, ప్రజల చేత ఎమ్మెల్యేగా ఎన్నుకోబడిన వ్యక్తిగా కె.ఆర్. నాగరాజు పోలీస్ శాఖకు, 1989 బ్యాచ్?కు గర్వకారణంగా నిలిచి అనేక మందికి ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో 1989 ఎస్సై బ్యాచ్ సభ్యులతో పాటు టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, డాక్టర్ సురేష్ బాబు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, చిలువేరు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

### అంతిమయాత్రలో మండల

# అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి



రాయపర్తి, జనవరి 19, (తరంగాలు): అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకురాలు అందివయాత్రలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ పాల్గొన్నారు.రాయపర్తి మండలం, ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోలేపల్లి సీతమ్మ మృతి చెందింది.పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ వారి పార్థివదేహానికి నివాళులర్పించి,అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలీమ్మ-హరిసింగ్, మండల ముఖ్య నాయకులు రెంటలా గోవర్ధన్ రేడ్డి,మందాటి సుదర్శన్ రేడ్డిగ్రామ పార్టీ అధ్యక్షుడు భూడిద రవి,పాల శ్రీను,లేక్కల సతీష్ రేడ్డి,డీజే శ్రీను,గుగులోత్ యాకుబ్,బండపెల్లి వెంకన్న, గుంట శ్రీను,రావుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

నల్లబెల్లి / జనవరి 19,తరంగాలు:

దామెర మండలంలోని ఒగ్లాపూర్ స్టేజి వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయిన ఘటనలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై కొంక అశోక్ సోమవారం తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం నల్లబెల్లి మండలం బోలోనిపల్లి గ్రామానికి చెందిన గాదె హరిప్రసాద్ సన్నాఫ్ రాజమల్లు (లేట్) అను వ్యక్తి ఆదివారం 18వ తేదీన ద్విచక్ర వాహనంపై పనిమీద



హన్మకొండ కి వెళ్తుండగా ఒగ్లాపూర్ స్టేజి వద్దకి రాగానే బైక్ అదుపుతప్పి పడిపోగా కిందపడడంతో తలకి గాయమై ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లి గాదె శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.